రంజాన్ వేళలు
ఇఫ్తార్ - ఆదివారం సాయంత్రం - 6:35
సహర్ - సోమవారం ఉదయం - 4:48

వీడలేమంటు.. వీడుకోలంటు..



ఆమనగల్లులో పరీక్ష అనంతరం ఆనందంలో విద్యార్థినులు

బరువెక్కిన హృదయాలతో స్నేహితులకు టాటా.. బైబై!

● విద్యార్థుల్లో వెల్లివిరిసిన సంతోషం ● బేకరీలు, రెస్టారెంట్లలో సందడి ● ముగిసిన పదో తరగతి పరీక్షలు



చౌదరిగూడలో పరీక్ష రాసి బయటికి వస్తున్న విద్యార్థులు



షాద్‌నగర్‌లో పరీక్ష రాసి బయటకు వస్తున్న విద్యార్థులు



షాబాద్‌లో పరీక్ష కేంద్రం నుంచి బయటకు వస్తున్న విద్యార్థులు



సెల్ఫీ దిగుతున్న విద్యార్థినులు

విద్యార్థుల్లో ఆనందం.. బాధ

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డి అర్బన్, మార్చి 30) : 'ఎక్కడో పుట్టి.. ఎక్కడో పెరిగి ఇక్కడే కలిశాము.. చదువులమ్మ చెట్టు నీడలో.. వీడలేమంటు... వీడుకోలంటు వెళ్లిపోతున్నాము.. చిలిపితనపు చివరి మలుపులో.. వి మిస్ ఆల్ ద ఫన్... వి మిస్ ఆల్ ద జాయ్.. వి మిస్ యూ...' అంటూ టెన్త్‌క్లాస్ విద్యార్థులు వీడ్కోలు చెప్పుకున్నారు. శనివారంతో పరీక్షలు ముగియడంతో ఇంతకాలం కలిసి చదువుకున్న స్నేహితులను వదిలివెళ్లాల్సి రావడంతో గుండె లోతుల్లో నుంచి వస్తున్న దుఃఖాన్ని దిగమింగుకుంటూ కన్నీటితో ఒకరినొకరు వీడ్కోలు చెప్పుకున్నారు. రోజూ పరీక్ష ముగియగానే ఇళ్లకు వెళ్లిపోయే విద్యార్థులు ఆఖరి రోజు మాత్రం పరీక్ష కేంద్రం తమ స్నేహితులంతా వచ్చేదాకా వేచి ఉండి ఆలింగనాలతో వీడ్కోలు పలికారు. బరువెక్కిన హృదయాలతో బైబై చెప్పుకున్నారు. పరీక్ష కేంద్రం వద్ద సెల్ఫీలు దిగారు. ఫోన్ నంబర్లు తీసుకున్నారు. రెస్టారెంట్లు, బేకరీలు, స్వీట్ హౌస్‌లలో చిన్నపాటి పార్టీలు చేసుకున్నారు. కొందరు షాపింగ్ చేశారు. ఓ వైపు పరీక్షలు ముగిశాయన్న ఆనందం.. మరో వైపు పాఠశాల స్నేహితులను వీడుతున్నామన్న బాధ వారి ముఖాల్లో కన్పించింది. అలాగే పాఠశాల విద్య పూర్తయిందన్న సంతోషమూ వెల్లివిరిసింది. చివరి రోజు జిల్లాలో 50,914 మంది విద్యార్థులకు 50,773 మంది పరీక్ష రాశారు.



మంచాలలో ఆలింగనం చేసుకుంటున్న విద్యార్థులు

నిత్య పూజలకు

నోచుకోని దేవుళ్లు!

చిన్నతూండ్లలో శిథిలమైన జగన్నాథస్వామి ఆలయం



రూ.కోట్ల విలువైన భూములున్నా.. కౌలు ఆదాయం సున్నా!

● ఆలయాల్లో ధూపదీప నైవేద్యాలకు మంగళం
● కొన్నిచోట్ల భక్తుల విరాళాలతో పూజల నిర్వహణ
● ఆలయాల భూములు స్వాహా
● చర్యలు తీసుకోని ప్రభుత్వం, రెవెన్యూ, ఎండోమెంట్ అధికారులు

గ్రామీణ ఆలయాల్లోని దేవుళ్లు నిత్య పూజలకు నోచుకోవడం లేదు. ఆయా ఆలయాల కింద ఎకరాలకొద్దీ భూమి ఉన్నా వాటి కౌలు ఆదాయం రావడం లేదు. ఏళ్లుగా గుళ్లకు కౌలు ఆదాయం లేక పూజారులకు వాటి నిర్వహణ కష్టతరంగా మారింది. నిత్య పూజలకు, ఇతర కైంకర్యాలకు విరాళాల మీద ఆధారపడాల్సి వస్తోంది. పూజారులకు సైతం పారితోషికం అందడం లేదు. నిర్వహణ కరువై చాలా ఆలయాలు శిథిలావస్థకు చేరాయి. అలాగే కొన్ని చోట్ల ఆలయ భూమిని కబ్జా చేస్తున్నారు. ఆలయ భూములపై కన్నుపడ్డ రియల్టర్లు వాటి స్వాహాకు యత్నిస్తున్నారు. ఆలయ భూములను కాపాడాల్సిన రెవెన్యూ, ఎండోమెంట్ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు.

యాచారం, మార్చి 30 : మండలంలోని పలు గ్రామాల్లో ఆలయాలకు కోట్లాది రూపాయల విలువైన భూములున్నా.. కొలువైన దేవుళ్లు మాత్రం ధూప దీప నైవేద్యాలకు నోచుకోవడం లేదు. గ్రామీణ ఆలయాల్లో భక్తుల విరాళాలతోనే నిత్యపూజలు, కైంకర్యాలు చేస్తున్నారు. చాలాచోట్ల ఆలయ మాన్యాలను కాపాడటంలో ప్రభుత్వం, అధికారులు చొరవ తీసుకోలేదు. నందివనపర్తి, తాటిపర్తి, నజ్దిక్‌సింగారం, నల్లవెల్లి, నానక్‌నగర్, గున్గల్, చింతపట్ల, మేడిపల్లి, కుర్మిద్ద గ్రామాల్లోని ఆలయాల భూములను రైతులు సాగుచేసుకుంటున్నా.. కౌలు సక్రమంగా చెల్లించకపోవడంతో ఆలయాల్లో దేవుళ్లు నిత్య పూజలకు నోచుకోవడం లేదు. పైన తెలిపిన అన్ని గ్రామాల్లో ఆలయాల కింద 1,450 ఎకరాలు వరకు భూములు ఉన్నాయి. నందివనపర్తి ఓంకారేశ్వరస్వామి ఆలయ భూములు కౌలుదారు చట్టం కింది తమకు సొంతమయ్యాయని, తాము కౌలు చెల్లించాల్సిన అవసరం లేదని రైతులంటున్నారు. ఏళ్లుగా కొందరు సాగులో ఉన్నరు. దీంతో భూముల ఆదాయం రాక స్వామివారి పూజలకు, పూజారికి వేతనం చెల్లింపుల్లో ఇబ్బందులు తప్పడం లేదు. స్థానికులే తలా కొంత డబ్బు పోగుచేసుకొని అరకొరగా ఆలయ నిర్వహణ చేపడుతున్నారు. మొక్కుబడి పూజలు నిర్వహిస్తున్నారు.

చాలా చోట్ల ఆలయ భూములు కబ్జాపాలు..

యాచారంలోని వేంకటేశ్వరస్వామి ఆలయానికి సర్వే నంబర్ 42లో 10ఎకరాల 26గుంటలు ఉంది. ఈ భూమి కాజేసేందుకు రెండేళ్లుగా నగరానికి చెందిన కొందరు రియల్టర్లు పావులు కదుపుతున్నారు. ఈ విషయమై పత్రికల్లో కథనాలు రావడంతో రెవెన్యూ అధికారులు, ఆలయ నిర్వాహకులు అప్రమత్తమయ్యారు. రాజకీయ పలుకుబడితో భూమిని కాజేసేందుకు యత్నిస్తున్నారు. చిన్నతూండ్లలోని వేణుగోపాలస్వామి ఆలయానికి 23ఎకరాల 3గుంటల భూమి ఉన్నా.. ఆలయానికి రూపాయి ఆదాయం రావడం లేదు. దీంతో స్వామి వారి నిత్య పూజలకు డబ్బు సమకూర్చడం ఇబ్బందిగా మారింది. ఇక్కడ ఆలయ భూమిని రైతులు సాగు చేసుకుంటున్నా.. కౌలు చెల్లించడం లేదు. అలాగే ఆలయ భూమిని కొందరు సొంత భూముల్లో కలిపేసుకుంటున్నారనే ఆరోపణలూ వస్తున్నాయి. కాగా జగన్నాథస్వామి ఆలయానికి 6ఎకరాల 3గుంటల భూమి ఉంది. ఈ ఆలయం శిథిలావస్థకు చేరింది. ఆలయ భూమిని కొందరు నాయకులు తప్పుడు ధ్రువపత్రాలతో కాజేసేందుకు యత్నిస్తున్నట్లు సమాచారం. మేడిపల్లి నక్కర్తలో గుట్టపై లక్ష్మీనరసింహస్వామి ఆలయముంది. ఈ గుట్ట చుట్టూ రెండెకరాల ఆలయ భూమి ఉంది. దీనిని ఎవరూ సాగుచేయడం లేదు. దీంతో ఆలయానికి ఆదాయం రాక దేవుడికి నిత్యపూజలు కరువయ్యాయి. ధర్మన్నగూడలో ఆంజనేయస్వామి ఆలయానికి రెండున్నర ఎకరాల భూమి ఉండగా.. ఆ భూమీ కబ్జాకు గురైందని భక్తులు, గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. నానక్‌నగర్‌లో చెన్నకేశవస్వామి ఆలయంలో పూజారులే సొంత ఖర్చుతో నిత్యపూజలు నిర్వహిస్తున్నారు. తాటిపర్తిలో రాఘవేంద్రస్వామి ఆలయానికి 4ఎకరాల 30గుంటల భూమి ఉంది. ఇక్కడ పూజారులు తమ పేర పట్టా చేయించుకొని అక్రమంగా ఇతరులకు విక్రయించారనే ఆరోపణలు వస్తున్నాయి. గున్గల్ శివాలయానికి సర్వే నంబర్ 561లో రెండెకరాలుండగా.. కొందరు రాజకీయ నాయకులు రికార్డులు మార్చి ఇనాం భూమిగా రిజిస్ట్రేషన్ చేశారు. అయితే, ఈ భూమి రికార్డుల్లో ఆలయ భూమిగానే ఉంది. విలువైన భూమిని కొంతమంది నాయకులు తప్పుడు రికార్డులతో మాయం చేయడంతో స్వామి వారు పూజలకు నోచుకోవడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. యాచారం మండల కేంద్రంలోని శ్రీహనుమాన్ ఆలయానికి ఎకరంన్నర భూమి ఉంది. రైతులు భూమికి కౌలు చెల్లించకపోవడంతో భక్తుల విరాళాలతోనే నిత్య పూజలు కొనసాగుతున్నాయి. కలెక్టర్, దేవాదాయ శాఖ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు, భక్తులు కోరుతున్నారు.



ధర్మన్నగూడలో విరాళాలతో నిర్మించిన హనుమాన్ ఆలయం

ఆలయ భూమిని నాయకులు అమ్మేశారు



హనుమాన్ ఆలయానికి రెండున్నర ఎకరాల భూమి ఉంది. గ్రామానికి చెందిన కొంతమంది నాయకులు రికార్డులను తారుమారు చేసి రియల్టర్లకు అమ్మేశారు. భక్తులు, దాతలు కలిసి ఆలయ భవన నిర్మాణం చేపట్టారు. కొందరు ఆలయ పరిసరాల్లో మద్యం తాగి విగ్రహాన్ని ధ్వంసం చేశారు. ప్రభుత్వం విచారణ చేసి ఆలయాన్ని, ఆలయ భూమిని కాపాడాలి.

- పోచమ్మ, గృహిణి, ధర్మన్నగూడ

పూజారుల సొంత ఖర్చుతో పూజలు



నానక్‌నగర్‌లోని ఆలయాలకు భూములు లేవు. చెన్నకేశవ స్వామి ఆలయానికి భూమి లేకున్నా.. పూజారులు సొంత డబ్బుతో పూజలు నిర్వహిస్తున్నారు. వారికి ప్రభుత్వం చేయూతనందించాలి. గ్రామాల్లోని ప్రతీ ఆలయాన్ని ధూపదీప నైవేద్య పథకంలో చేర్చి నిర్వహణకు సహకరించాలి.

- దంతుక పెద్దయ్య, మాజీ సర్పంచ్, నానక్‌నగర్

వేంకటేశ్వరాలయాన్ని దేవాదాయ పరిధిలోకి తేవాలి



యాచారంలోని వేంకటేశ్వరాలయాన్ని దేవాదాయ శాఖ పరిధిలోకి తేవాలి. ఆలయ భూమికి కౌలు ఆదాయం వచ్చేలా చర్యలు తీసుకోవాలి. భూమి కబ్జా కాకుండా ప్రభుత్వం చూడాలి. భూములకు సంబంధించి పట్టా పాస్ బుక్‌లు సర్పంచ్, పంచాయతీ కార్యదర్శుల ఆధీనంలో ఉండేలా ఆదేశాలు జారీ చేయాలి.

- కొప్పు బాషా, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు

ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

చేవెళ్ల, మార్చి 30 : ప్రతీ ఓటరు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని చేవెళ్ల ఆర్డీవో సాయిరాం అన్నారు. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో చేవెళ్ల అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి అధికారులతో శనివారం ఉదయం చేవెళ్లలో కలిసి 5కే రన్ నిర్వహించారు. రెండు కిలోమీటర్ల ర్యాలీ, అనంతరం మానహారం నిర్వహించారు. ఆర్డీవో మాట్లాడుతూ.. ప్రజలకు ఓటు హక్కుపై అవగాహన కల్పించేందుకు 5కే రన్ నిర్వహించామన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు విలువైందన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్లు కృష్ణయ్య, గౌతమ్‌కుమార్, చేవెళ్ల సీఐ లక్ష్మారెడ్డి, రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



చేవెళ్లలో మానహారం నిర్వహిస్తున్న అధికారులు

తాటిపర్తిలో వీరబ్రహ్మేంద్రస్వామి నాటక ప్రదర్శన

యాచారం, మార్చి 30 : మండలంలోని తాటిపర్తి గ్రామంలో శుక్రవారం రాత్రి 'శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి చరిత్ర' నాటక ప్రదర్శన జరిగింది. నాలుగు రోజుల పాటు జరిగే ఈ నాటక ప్రదర్శన శుక్రవారం రాత్రి ప్రారంభమైంది. సోమవారం శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి జీవ సమాధితో నాటక ప్రదర్శన ముగుస్తుంది. వందలాది మంది గ్రామస్తులు నాటకాన్ని తిలకించారు. నాటకంలో పాత్రధారులు తమ పాత్రల్లో లీనమవుతూ పద్యాలు పాడడం చూపరులను ఆకట్టుకుంది. అంతరించిపోతున్న జానపద కళకు కళాకారులు జీవం పోశారు.



తాటిపర్తిలో శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి నాటక ప్రదర్శనలో కళాకారులు

దేవుని పడకల్‌లో ఘనంగా రథోత్సవం



తలకొండపల్లి, మార్చి 30: దేవుని పడకల్‌లోని వేంకటేశ్వరస్వామి ఆలయం వద్ద శనివారం తెల్లవారుజామున రథోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. ఆలయ అనువంశిక ధర్మకర్త లట్టుపల్లి రాజ్‌కుమార్ రెడ్డి, ఈవో స్నేహలత ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారు. రథంపై ఉత్సవ విగ్రహాలను ఉంచి తాళ్లతో రథాన్ని లాగారు. అర్చకులు రామాచార్యులు, పద్మనాభచార్యులు, రామానుజచార్యులు, భరద్వాజ్, ఆదిత్య, ఎస్.ఆదిత్య, శ్రీవాత్సన్, పార్థసారథి, గోపాలచార్యులు,రఘునాథాచార్యులు, రామభద్రాచార్యులు, రాజగోపాలచార్యులు, మదుసూధన్, సంపత్‌కుమారాచార్యులు, సుందర వేణుగోపాలచార్యుల ఆధ్వర్యంలో అమ్మవారికి కుంకుమార్చన, లంకాదహనం, అశ్వవాహన పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు శ్రీశైలం, శంకర్, మండల బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల అధ్యక్షులు శంకర్, డి.ప్రభాకర్‌రెడ్డి, నాయకుడు శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం చెరువును పర్యాటకంగా తీర్చిదిద్దుతాం

● రాష్ట్ర పరిశ్రమలు, ఐటీ శాఖల మంత్రి శ్రీధర్‌బాబు
● చెరువు కట్టపై పంచముఖ ఆంజనేయస్వామి విగ్రహ నిర్మాణానికి శంకుస్థాపనోత్సవం

ఇబ్రహీంపట్నం, మార్చి 30 : ఇబ్రహీంపట్నం చెరువును మరో ట్యాక్‌బండ్‌గా తీర్చిదిద్దుతామని, చెరువు కొనకట్ట ఉప్పరిగూడ క్రాసింగ్ వద్ద అండర్‌పాస్ నిర్మిస్తామని రాష్ట్ర పరిశ్రమలు, ఐటీ శాఖల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో మాట్లాడి నిధులు కేటాయిస్తామని వెల్లడించారు.చెరువు కట్టపై శ్రీ హరిహర అఖండ క్షేత్రంలో 108 అడుగుల పంచముఖ అంజనేయస్వామి విగ్రహ నిర్మాణానికి శనివారం నిర్వహించిన శంకుస్థాపన ఉత్సవంలో మంత్రి, ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి పాల్గొన్నారు. హంపి పీఠాధిపతి విద్యారణ్య భారతిస్వామి క్రతువు నిర్వహించారు.అనంతరం సమావేశంలో మంత్రి ప్రసంగించారు. ప్రజా భాగస్వామ్యంతో ఇక్కడ ఇంతపెద్ద ఆంజనేయస్వామి విగ్రహం నిర్మించడం శుభ పరిణామమన్నారు. ప్రజలకిచ్చిన ప్రతీ హామీని తమ ప్రభుత్వం నిలబెట్టుకుంటుందన్నారు. ఎమ్మెల్యే రంగారెడ్డి మాట్లాడుతూ ఇక్కడ ఆంజనేయస్వామి విగ్రహం ఏర్పాటు 12ఏళ్ల ప్రజా సంకల్పమని, ఇప్పటికి నేరవేరుతుండడం సంతోషకరమన్నారు. విగ్రహ నిర్మాణానికి తాను 5లక్షల విరాళం ఇస్తున్నట్లు ప్రకటించారు. చెరువు అభివృద్ధికి పది కోట్లు మంజూరు చేయాలని మంత్రిని ఎమ్మెల్యే కోరారు. విద్యారణ్య భారతి స్వామి మాటాడుతూ ఇక్కడ ఆంజనేయస్వామి విగ్రహ నిర్మాణం పూర్తయితే ఆధ్యాత్మిక కేంద్రంగా భాసిల్లుతుందన్నారు. ప్రతొక్కరు చిన్నతనం నుంచే హనుమాన్ చాలీసా పఠిస్తే ఏకాగ్రత అలవడుతుందన్నారు. హరిహర క్షేత్రం ట్రస్ట్ వ్యవస్థాకుడు సదా వెంకట్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో స్టేట్‌హైవేస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, తెలంగాణ అర్బన్‌ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ నర్సింహారెడ్డి, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి టి.వీరేందర్‌గౌడ్, జెడ్పీటీసీ బి.మహిపాల్, లింగన్న, ప్యాక్స్ ఛైర్మన్ పాండురంగారెడ్డి, పాల్గొన్నారు.



విగ్రహ నిర్మాణ పూజల్లో పాల్గొన్న మంత్రి, ఎమ్మెల్యే తదితరులు



మాట్లాడుతున్న మంత్రి

SHATTERING RECORDS అట్లుంటది మనతోని నేడే చూడండి



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.15,2.30,6.00,9.15

SVC ఈశ్వర్ 70ఎంఎం - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00
SVC శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.15,2.30,6.15,9.30
SVC సంగీత 70ఎంఎం - ఆర్.సి.పురం 11.00,2.30,6.00,9.00
SVC శివశక్తి 70ఎంఎం ఎ/సి - కాప్రా 11.15,2.30,6.15,9.30
శ్రీసాయిరాం 70ఎంఎం - మల్కాజిగిరి 11.15,2.30,6.15,9.30
గోకుల్ 70ఎంఎం ఎ/సి - ఎర్రగడ్డ 11.15,2.30,6.15,9.30

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 8.00,8.00,8.00,8.00,10.15,10.25,1.10,3.45,4.10,6.20,8.55,11.30
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 9.30,10.30,10.50,1.25,1.40,4.25,7.15,7.30,10.20,10.35
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.50,1.50,4.50,7.50,10.50
జిఎస్ఎమ్ - మదీనగూడ 10.00,11.00,2.00,5.00,8.00,11.00
నెక్లెస్ సత్య - కవాడిగూడ 10.00,11.00,2.00,5.00,8.00,11.00
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 11.00,2.00,5.00,8.00,11.00
మంజీరామాల్ - కూకట్‌పల్లి 11.00,1.55,4.50,7.45,10.40
సినిమాస్ - బాలానగర్ 10.00,1.00,4.00,7.00,10.00
సినిమాస్ - చందానగర్ 11.00,2.00,5.00,8.00,11.00
సినీటౌన్ - మియాపూర్ 10.30,1.30,4.30,7.30,10.30
రాఘవేంద్ర - మల్కాజిగిరి 10.30,1.30,4.30,7.30,10.30

ఏప్రిల్ 5న బ్రహ్మాండమైన విడుదల



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
SVC ఈశ్వర్ 70ఎంఎం ఎ/సి - అత్తాపూర్
SVC సంగీత 70 ఎంఎం ఎ/సి - ఆర్.సి.పురం
SVC శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్
SVC శివశక్తి 70ఎంఎం ఎ/సి - కాప్రా
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్
శ్రీసాయిరాం 70ఎంఎం - మల్కాజ్‌గిరి

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
ఫోరం మాల్ - కూకట్‌పల్లి
ఆర్.కె. - బంజారాహిల్స్
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
గలేరియా - పంజాగుట్ట
ఐకాన్ - హైటెక్‌సిటీ
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్
ప్రెస్టేజ్‌మాల్ - గచ్చిబౌలి
ఆట్రియమ్ - గచ్చిబౌలి
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
సినీ ప్లానెట్ - కొంపల్లి
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఏషియన్ రాధిక - కాప్రా
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
మిరాజ్ సినిమాస్ - బాలానగర్
మిరాజ్ సినిమాస్ - చందానగర్
సినీటౌన్ - మియాపూర్
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి

శాంతి 70ఎంఎం - నారాయణగూడ
విజేత 70 ఎ/సి - బోరబండ
BR హైటెక్ - మాదాపూర్
భ్రమరాంబ 70 - కూకట్‌పల్లి
సూపర్ 70 ఎ/సి - బాలాపూర్
అర్జున్ 70ఎంఎం - కూకట్‌పల్లి
రామకృష్ణ 70ఎంఎం - అబిడ్స్
ప్రశాంత్ 70 - సికింద్రాబాద్
SV సినీస్క్వేర్ - పటాన్‌చెరు
శ్రీరాములు 70 - మూసాపేట్
శ్రీ సాయిపూజా 70 ఎ/సి - సూరారం
తార్నాక కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్
శ్రీదేవి 70 ఎ/సి - చిలకలగూడ
మహాలక్ష్మి 70 ఎ/సి - కొత్తపేట
శ్రీ ప్రేమ 70 ఎ/సి - తుక్కుగూడ
భుజంగ 70ఎంఎం - జీడిమెట్ల
స్వప్న 70 ఎ/సి - కాటేదాన్
రాజ్యలక్ష్మి 70 - ఉప్పల్
శివరంజని 70 - ఇస్నాపూర్
నర్తకి 70ఎంఎం - అల్వాల్
కృష్ణ సినిమా - ఆలియాబాద్
మహేశ్వరి 70 - మహేశ్వరం
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట
వెంకటసాయి 70 - కీసర
సంపూర్ణ 70 - వనస్థలిపురం
వెంకటేశ్వర 70 - గుమ్మడిదల
విజయంతి 70 ఎ/సి - నాచారం
అల్లి టాకీస్ - సంఘీనగర్
సాయిరంగ 70 ఎ/సి - మియాపూర్
శెట్టి సినిమాస్ - చౌదరిగూడ
మరియు మీ అభిమాన థియేటర్లలో

ఏప్రిల్ 6న బ్రహ్మాండమైన విడుదల
సందీప్ కిషన్, లావణ్య త్రిపాఠి, జాకీష్రాఫ్ నటించిన సైన్స్ ఫిక్షన్ చిత్రం



సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
SBK FILMS - 9849761038/9652052424

విజయవంతమైన 4వ వారం



FAMILY ENTERTAINER నేడే చూడండి



SRI LAKSHMI GAYATRI FILMS 9391176659

జిల్లా స్థాయి క్విజ్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ



ద్వితీయ బహుమతితో మేడిపల్లికలాన్ విద్యార్థులు

పూడూరు, మార్చి 30: మండలంలోని మేడిపల్లికలాన్ ప్రభుత్వ అప్పర్ ప్రైమరీ స్కూల్ విద్యార్థులు జిల్లా స్థాయి క్విజ్‌పోటీల్లో ప్రతిభ కనబరిచారు. శిక్ష ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం వికారాబాద్ జిల్లా స్థాయి హైస్కూల్ లెవల్ క్విజ్ పోటీలు జరిగాయి. ఈపోటీల్లో మేడిపలి కలాన్ ప్రభుత్వ అప్పర్ ప్రైమరీ స్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లాస్థాయిలో ద్వితీయ బహుమతిని సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు ఈ సందర్భంగా అభినందించారు.

ధారూరు మార్కెట్‌లో కంది, మొక్కజొన్న బీట్లు

ధారూరు, మార్చి 30: ధారూరు వ్యవసాయ మార్కెట్ యార్డులో శనివారం సాయంత్రం కంది, మొక్కజొన్న పంట ఉత్పత్తులకు బీట్లు నిర్వహించారు. ఈ బీట్లలో కందులు క్వింటాలుకు రూ.10210 నుంచి రూ.10,150ల వరకు, మొక్కజొన్న క్వింటాలుకు రూ. 2,130 నుంచి రూ. 2,230ల వరకు ఖరీదుదారులు కొనుగోళ్లు చేశారు. కాగా 105క్వింటాళ్ల కందులు, 100 క్వింటాళ్ల మొక్కజొన్న క్రయవిక్రయాలు జరిగాయని మార్కెట్ సహాయ కార్యదర్శి సిద్దమ్మ తెలిపారు.

SUPER HIT నేడే చూడండి



PVR గలేరియా - పంజాగుట్ట 10.35AM
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 10.30AM
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 12.40PM
INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ 11.15AM
ASIAN ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.30AM
జె.పి.సినిమాస్ - చందానగర్ 10.45AM
ONE MEDIA 7799090708

SUPER HIT నేడే చూడండి



నేడే చూడండి



సప్తగిరి 70 ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 10.45,2.00,5.45,9.00
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
మెగా 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.30,6.00,9.15 | అంజలి 70ఎంఎం - సికింద్రాబాద్ 11.00,2.15,6.00,9.15 | అర్జున్ 70ఎంఎం - కూకట్‌పల్లి 2.30,9.30
వెంకటరమణ పద్మావతి - కాచిగూడ 9.15PM | ఇంద్రనాగేంద్ర 70 - కర్మన్‌ఘాట్ 6.00PM | తార్నాక 70ఎంఎం - ఇసిఐఎల్ 2.15,9.15 | స్వప్న 35ఎంఎం - కాచిగూడ 9.00PM

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 4.20pm
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.00am
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.00,4.30,11.00
ఆర్.కె. - బంజారాహిల్స్ 10.20,7.20,10.50
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 10.00,4.30,10.50
గలేరియా - పంజాగుట్ట 9.55,7.10
ఐకాన్ - హైటెక్‌సిటీ 10.00,7.10,10.50
పివిఆర్ - ఎర్రమంజిల్ 10.00,4.30,10.50
పివిఆర్ - ముసారాంబాగ్ 10.00,7.00,10.40
ప్రెస్టేజ్‌మాల్ - గచ్చిబౌలి 10.35,7.00
ఆట్రియమ్ - గచ్చిబౌలి 10.00,4.30,10.50
ఎస్.వి. నోమ - మల్లాపూర్ 12.40,7.00,10.50
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 11.00,6.55
ఎం.పి మాల్ - కాచిగూడ 3.50,10.00
జిఎస్ఎమ్ - మదీనగూడ 10.30,3.30,10.00
నెక్లెస్ సత్య - కవాడిగూడ 4.10,10.40
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 12.55,7.15,10.30
మంజీరామాల్ - కూకట్‌పల్లి 4.45,11.15
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 4.05pm
మంత్రామాల్ - అత్తాపూర్ 4.40,10.50
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 10.20,4.40,10.05
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 1.20,7.25,10.30
సినీ ప్లానెట్ - కొంపల్లి 1.20,7.10,10.30
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 1.25,4.15,7.30,10.30
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.35,1.25,4.20,7.20,10.30
ఏషియన్ రాధిక - కాప్రా 1.25,10.25
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 1.20,7.15,10.20
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 1.10,7.10,10.30
శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 1.30,6.30
సినిమాస్ - బాలానగర్ 1.30,7.30,10.50
లక్ష్మీనరసింహ - మియాపూర్ 10.00,7.20,10.40
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 10.50,9.15
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 4.00,7.00,10.15
మూవీటైమ్ - అమీర్‌పేట 4.00,9.00
ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి 4.15,10.30
హైమాల్ - సనత్‌నగర్ 7.00pm
టివోలి - సికింద్రాబాద్ 11.00,4.40,7.20
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 9.15pm
షా షహెన్‌షా - చింతల్ 9.45pm
లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్ 2.45,9.35
మూవీమ్యాక్స్ - మౌలాలి 4.15,11.15
జె.పి. సినిమాస్ - చందానగర్ 1.00,4.15,7.30,10.50

మలయాళం వర్షన్

టీవీ, సోషల్ మీడియా చానళ్లలో తప్పుడు ప్రచారం

» 10 సంస్థలకు నోటీసులు పంపా: కేటీఆర్

హైదరాబాద్, మార్చి 30 (ఆంధ్రజ్యోతి): కొన్ని టీవీ చానళ్లతోపాటు, యూట్యూబ్, సోషల్ మీడియా సంస్థలకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ లీగల్ నోటీస్‌లు పంపించారు. ఇప్పటికే పలు చానళ్లకు లీగల్ నోటీస్‌లు పంపిన కేటీఆర్.. శనివారం మరో 10 సంస్థలకు లీగల్ నోటీస్‌లు పంపించారు. తనను, తన కుటుంబాన్ని బద్నాం చేయాలనే కుట్రలో భాగంగా అసత్య ప్రచారాలు, కట్టు కథలు అల్లుతున్నాయని, అందుకే ఆయా మీడియా సంస్థలకు నోటీసులు పంపినట్లు కేటీఆర్ వెల్లడించారు. మీడియా ముసుగులో అవన్నీ కుట్ర చేస్తున్నాయని ఆయన ఆరోపించారు. అయితే ఇప్పటికే కొన్ని మీడియా సంస్థలు తప్పు తెలుసుకుని వీడియోలు తీసివేసినట్లు తనకు సమాచారం అందించాయన్నారు. వారంలోగా మిగతా చానళ్లు కూడా తీసివేయాలని, లేదంటే వాటిపై చట్టప్రకారం ముందుకెళ్తామని శనివారం కేటీఆర్ ఒక ప్రకటనలో తెలిపారు.

కేసీఆర్ అవినీతిపై సమగ్ర విచారణ జరపాలి

» విదేశాలకు పారిపోకుండా పాస్‌పోర్టును సీజ్ చేయాలి

» హుస్నాబాద్ పోలీస్‌స్టేషన్‌లో జేఏసీ ఫిర్యాదు

హుస్నాబాద్, మార్చి 30: బీఆర్ఎస్ పది సంవత్సరాల పాలనలో మాజీ సీఎం కేసీఆర్ చేసిన అవినీతిపై సమగ్ర విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని శనివారం సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పోలీస్ స్టేషన్‌లో నియోజకవర్గ జేఏసీ నాయకులు ఫిర్యాదు చేశారు. అవినీతికి పాల్పడిన కేసీఆర్, మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు, కవిత, సంతోష్‌రావు విదేశాలకు పారిపోకుండా వారి పాస్‌పోర్టులు సీజ్ చేయాలని కోరారు. కాళేశ్వరం ప్రాజెక్టు, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, సచివాలయనిర్మాణం, వరంగల్ జైలు కూల్చివేత, గొర్ల పంపిణీ, దళిత బంధు, ప్రైవేట్ విశ్వవిద్యాలయాలకు అనుమతులు, ధరణి పేరిట భూ కబ్జాలు తదితర అంశాలపై రూ.లక్షల కోట్ల అవినీతి జరిగిందని ఆరోపించారు.

ఏళ్లు గడిచినా గుర్తింపు లేదని..

» సీఎం నివాసం వద్ద కాంగ్రెస్ కార్యకర్త ఆత్మహత్యాయత్నం

బంజారాహిల్స్, మార్చి 30, (ఆంధ్రజ్యోతి): పార్టీలో చేరి సంవత్సరాలు గడుస్తున్నా తనకు తగిన ప్రాధాన్యం ఇవ్వడం లేదని ఓ కాంగ్రెస్ కార్యకర్త సీఎం నివాసం వద్ద ఆత్మహత్యాయత్నం చేశాడు. వరంగల్ జిల్లా భూపాలపల్లికి చెందిన కృష్ణ సాగర్ నగరంలోని రాజీవ్‌నగర్‌లో నివాసం ఉంటూ వ్యాపారం చేస్తున్నాడు. కాంగ్రెస్ కార్యకర్తగానూ వ్యవహరిస్తున్నాడు. జూబ్లీహిల్స్‌లోని సీఎం రేవంత్ రెడ్డి నివాసం వద్దకు శనివారం కారులో వచ్చాడు. సీఎంను కలిసేందుకు ప్రయత్నించగా భద్రతా సిబ్బంది వారించారు. దీంతో కృష్ణ సాగర్ తనతో తెచ్చుకున్న డీజిల్ పోసుకొని నిప్పు అంటించుకుంటానంటూ బెదిరించాడు. అక్కడే ఉన్న పోలీసులు స్పందించి జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. కృష్ణసాగర్ మాట్లాడుతూ తాను సీఎం రేవంత్‌తోపాటు టీడీపీ నుంచి కాంగ్రెస్‌లోకి వచ్చినట్టు చెప్పాడు. పార్టీలో ఏళ్లుగా పనిచేస్తున్నా గుర్తింపు లేదని ఆవేదన వ్యక్తం చేశాడు.

జూన్1 నుంచి ఇంటర్ కాలేజీల ప్రారంభం

హైదరాబాద్, మార్చి 30(ఆంధ్రజ్యోతి): వచ్చే విద్యాసంవత్సరానికి (2024-25) సంబంధించిన అకడెమిక్ క్యాలండర్‌ను ఇంటర్ బోర్డు శనివారం ప్రకటించింది. దీనిప్రకారం జూన్ 1 నుంచి కొత్త విద్యాసంవత్సరం తరగతులు ప్రారంభమవుతాయి. నవంబరు 18 నుంచి అర్ధ సంవత్సర పరీక్షలు, 2025 జనవరి 20 నుంచి ప్రీఫైనల్, ఫిబ్రవరి మొదటివారంలో ప్రాక్టికల్ పరీక్షలు, మార్చి మొదటివారంలో వార్షిక పరీక్షలు ఉంటాయని బోర్డు తెలిపింది.

పోలీస్ టు పొలిటికల్



(మొదటి పేజీ తరువాయి)

మలుపు తిరిగింది. "సాధారణంగా టాస్క్‌ఫోర్స్ బృందాలు, స్పెషల్ ఆపరేషన్ బృందాలు ఎన్నికల సమయంలో సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక పోలింగ్ బూత్‌లపై దృష్టిపెడతాయి. స్ట్రైకింగ్ ఫోర్స్, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ పేరుతో ఈ బృందాలు తమకు వచ్చిన సమాచారం మేరకు ఏ నియోజకవర్గంలోనైనా పర్యటిస్తాయి. అనుమానితులను సోదా చేస్తాయి. వీరి వాహనాలను ఇతర తనిఖీ బృందాలు అడ్డగించవు" అని ఓ విశ్రాంత పోలీసు అధికారి వివరించారు. దీన్నిబట్టి రాధాకిషన్‌రావు తమకు ఉన్న అధికారాలను, వెసులుబాట్లను దుర్వినియోగం చేసి, డబ్బు తరలించి ఉంటారని దర్యాప్తు అధికారులు అంచనాకు వచ్చారు. ఎవరి కోసం డబ్బు తరలించారు? ఎవరికి అందజేశారు? అనే ప్రశ్నలకు రాధాకిషన్‌రావు నోరు విప్పితే.. రాజకీయ నాయకుల పాత్ర బయటకు వస్తుందని తెలుస్తోంది. ప్రస్తుతం జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్న రాధాకిషన్‌రావును కోర్టు అనుమతితో కస్టడీకి తీసుకుని, విచారించేందుకు పంజాగుట్ట పోలీసులు సిద్ధమవుతున్నారు. ట్యాపింగ్‌తోపాటు.. నగదు తరలింపు వెనక ఉన్న రాజకీయ శక్తులెవరనేది రాధాకిషన్ విచారణలో తేలుతుందని దర్యాప్తు అధికారులు భావిస్తున్నారు. రాధాకిషన్‌ను ఏయే అంశాలపై ప్రశ్నించాలి? అనే దానిపై ఉన్నతాధికారుల బృందం ఇప్పటికే ఓ ప్రశ్నావళిని సిద్ధం చేసినట్లు సమాచారం. "పోలీసు వాహనాల్లో డబ్బులు తరలించాలని ఆదేశించిన నాయకులెవరు? ఎన్నిసార్లు నగదును తరలించారు? ఎక్కడి నుంచి ఎక్కడికి చేరవేశారు? ఎవరికి అందజేశారు? ఆ నగదును ఎక్కడి నుంచి సర్దుబాటు చేశారు? ఈ కుట్రలో ఇంకా ఎవరెవరికి భాగస్వామ్యం ఉంది?" అనే ప్రశ్నలకు రాధాకిషన్ నుంచి సమాధానాలు రాబట్టేందుకు సిద్ధమవుతున్నట్లు తెలిసింది. ఈ ప్రశ్నలకు రాధాకిషన్‌రావు నోరు తెరిస్తే.. గత ప్రభుత్వ పెద్దలు, బీఆర్ఎస్ ముఖ్య నాయకులు అరెస్టయ్యే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. అంతేకాదు.. మనీలాండరింగ్ కోణం ఉండడంతో.. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) కూడా రంగంలోకి దిగే సూచనలున్నాయి. కాగా, ఈ కేసులో మాజీ డీఎస్పీ ప్రణీత్‌రావుది తొలి అరెస్టు కాగా.. ఆయనను అదే రోజు సస్పెండ్ చేశారు. అదనపు ఎస్పీలు భుజంగరావు, తిరుపతన్న కూడా 48 గంటలకు మించి జైలులో ఉన్న నేపథ్యంలో నిబంధనల ప్రకారం వారిని సస్పెండ్ అయినట్లే..! అయితే.. సోమవారం అధికారికంగా సస్పెన్షన్ ఉత్తర్వులు వెలువడతాయని డీజీపీ కార్యాలయ వర్గాలు తెలిపాయి.

చంచల్‌గూడ జైలుపై నిరంతర నిఘా..!

ఫోన్ ట్యాపింగ్ సంచలన కేసు కావడంతో.. నిందితులు జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్న చంచల్‌గూడ జైలుపై ఉన్నతాధికారులు నిఘా పెంచారు. ప్రస్తుతం భుజంగరావు, తిరుపతన్న పోలీసు కస్టడీలో ఉండగా.. ప్రణీత్‌రావు, రాధాకిషన్‌రావు జైలులో ఉన్న విషయం తెలిసిందే..! దీంతో వారి బ్యారెక్‌లు, కదలికలు, ములాఖత్‌కు వస్తున్నవారిపై ఉన్నతాధికారులు నిఘా పెంచారు. ఎస్‌బీ నుంచి డీఎస్పీ స్థాయి నేతృత్వంలోని ఓ బృందం ఈ నిఘాను పర్యవేక్షిస్తోంది.

అదుపులో ముగ్గురు ఇన్‌స్పెక్టర్లు..?

ఈ కేసులో ఇప్పటి వరకు ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావు, టాస్క్‌ఫోర్స్ మాజీ డీసీపీ(ఓఎ్‌సడీ) రాధాకిషన్‌రావు, మాజీ అదనపు ఎస్పీలు భుజంగరావు, తిరుపతన్న, మాజీ డీఎస్పీ ప్రణీత్‌రావు, ఐ న్యూస్ ఎండీ శ్రవణ్‌రావు నిందితులుగా ఉన్న విషయం తెలిసిందే! వీరితోపాటు.. ఐదుగురు ఇన్‌స్పెక్టర్లు కూడా పాత్రధారులేనని దర్యాప్తు అధికారులు భావిస్తున్నారు. ఈ ఐదుగురిలో ఇద్దరు ఇప్పటికే విచారణకు హాజరయ్యారు. తాజాగా.. మరో ముగ్గురు ఇన్‌స్పెక్టర్లను అదుపులోకి తీసుకుని, బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్‌లో విచారిస్తున్నట్లు తెలిసింది. వీరు గతంలో ఎస్ఐబీలో పనిచేశారా..? లేక టాస్క్‌ఫోర్స్‌లో రాధాకిషన్ టీమ్‌లో పనిచేశారా..? ఫోన్‌ట్యాపింగ్‌తో నేరుగా సంబంధం ఉందా? లేక రాధాకిషన్‌రావు ఆదేశాలతో వ్యాపారుల ప్రొఫైల్స్ తయారు చేసి, అక్రమ వసూళ్ల దందాకు పాల్పడ్డారా? అనే వివరాలు తెలియాల్సి ఉంది. మరోవైపు.. భుజంగరావు, తిరుపతన్న కింద పనిచేసిన సిబ్బందిపైనా అధికారులు ఆరా తీస్తున్నారు.

కేకేకు బీఆర్ఎస్ ఏం అన్యాయం చేసింది?

» ఆయనకు రెండుసార్లు రాజ్యసభ.. కూతురికి మేయర్ పదవి ఇచ్చాం

» కష్టకాలంలో పార్టీని వీడడం దురదృష్టకరం

» కాంగ్రెస్ పాలనలో అందరికీ అన్యాయం

» ఆరు నెలల్లో అధికారం బీఆర్ఎస్‌దే: హరీశ్



గజ్వేల్, మార్చి 30: "బీఆర్ఎస్ కేశవరావు(కేకే)కు రెండుసార్లు రాజ్యసభ ఎంపీగా అవకాశమిచ్చింది. ఆయన కూతురికి మేయర్ పదవి.. కొడుక్కి కార్పొరేషన్ చైర్మన్ పదవులు కూడా ఇచ్చింది. పార్టీలో పెద్ద మనిషిగా కేకేకు కేసీఆర్ ఎప్పుడూ గౌరవం ఇచ్చే వారు. కేసీఆర్ ఆయనకు ఏం అన్యాయం చేశారు? కష్టకాలంలో పార్టీని వదిలిపోవడం దురదృష్టకరం" అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు ప్రశ్నించారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ అసెంబ్లీ నియోజకవర్గ బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం శనివారం మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా శామీర్‌పేటలోని ఓ గెస్ట్‌హౌజ్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. పార్టీ కష్టకాలంలో ఉండగా విడిచిపెట్టి వెళ్లిన వాళ్లను తర్వాత కాళ్లు మొక్కినా తీసుకోబోమని చెప్పారు. తమకు నష్టం చేసిన వారిని విడిచిపెట్టేది లేదని, లెక్కలు రాస్తున్నామని, తర్వాత వడ్డీతో సహా తీర్చుకుంటామన్నారు. రాష్ట్రంలో వంద రోజుల కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు ఆగమయ్యారని, కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నీటి బుడగలు అని, ఉద్దెర పథకాలు మొదలు పెట్టారని ఎద్దేవా చేశారు. మళ్లా బోర్లు వేసే కాలం వచ్చిందని, మోటార్లు, ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతున్నాయని, ఆరు నెలలు ఓపిక పడితే భవిష్యత్తు బీఆర్ఎస్‌దేనని, మళ్లీ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని చెప్పారు. గజ్వేల్ అభివృద్ధిని ఓర్వలేని బీజేపీ ఎంపీ అభ్యర్థి రఘునందన్‌కు ఎందుకు ఓట్లు వేయాలని ప్రశ్నించారు. గజ్వేల్ అభివృద్ధిని అడ్డుకునే ప్రయత్నం చేసిన రఘునందన్ గురుంచి గ్రామాల్లో చర్చ పెట్టాలని హరీశ్‌రావు సూచించారు.

అందరికీ పనులు చేశా

తాను మంత్రిగా ఉన్నప్పుడు అందరికీ అన్ని పనులు చేశానని, సమాయాభావం వల్ల కడుపు నిండా మాట్లాడలేకపోయానని, ఇక నుంచి నా ప్రాణం అడ్డం పెట్టి అయినా కార్యకర్తల వెంట ఉంటానని హరీశ్‌రావు అన్నారు. ఏప్రిల్ 2న పూర్తిస్థాయిలో కార్యకర్తల సమావేశం నిర్వహించి మాట్లాడుకుందామని చెప్పారు.

కామారెడ్డి మునిసిపాలిటీలో నెగ్గిన అవిశ్వాసం

» చైర్‌పర్సన్ పదవిని కోల్పోయిన జాహ్నవి

» వనపర్తిలో హైడ్రామా..

బీఆర్ఎస్‌కు 8 మంది రాజీనామా

కామారెడ్డి/మహబూబ్‌నగర్, మార్చి 30 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): కామారెడ్డి మునిసిపల్ కౌన్సిల్ పీఠాన్ని బీఆర్ఎస్ కోల్పోయింది. మునిసిపల్ చైర్‌పర్సన్ నిట్టు జాహ్నవిపై కాంగ్రెస్ కౌన్సిలర్లు ప్రతిపాదించిన అవిశ్వాస తీర్మానానికి 10 మంది బీఆర్ఎస్ కౌన్సిలర్లు కూడా మద్దతు తెలిపారు. దీంతో బీఆర్ఎస్ పార్టీ.. కామారెడ్డి మున్సిపాలిటీని కోల్పోవాల్సి వచ్చింది. కామారెడ్డి మునిసిపల్ చైర్‌పర్సన్‌పై ఈనెల 11 న కాంగ్రెస్ కౌన్సిలర్లు అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టారు. దీంతో అధికారులు శనివారం బలపరీక్ష సమావేశం నిర్వహించారు. కామారెడ్డి మున్సిపల్ కౌన్సిల్‌లో మొత్తం 49 మంది సభ్యులు ఉండగా.. అవిశ్వాసం నెగ్గడానికి 34 మంది సభ్యుల అవసరం ఉంది. అయితే, శనివారం జరిగిన బలపరీక్షకు కాంగ్రెస్ పార్టీకి చెందిన 27 మంది కౌన్సిలర్లు, బీఆర్ఎస్‌కు చెందిన 10 మంది కౌన్సిలర్లు హాజరై అవిశ్వాసానికి మద్దతు తెలిపారు. దీంతో కాంగ్రెస్ అవిశ్వాస తీర్మానం నెగ్గిందని అధికారులు ప్రకటించారు. కాగా, కాంగ్రెస్ కౌన్సిలర్లు తనపై అవిశ్వాస తీర్మానం చెల్లుబాటు కాదని పేర్కొంటూ చైర్‌పర్సన్ నిట్టు జాహ్నవి హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై ఈనెల 12న తీర్పు వెలువడే అవకాశం ఉందని పేర్కొన్నారు. మరోవైపు వనపర్తి మునిసిపాలిటీలో మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డికి షాక్ తగిలింది. కౌన్సిలర్లు ఎవరూ పార్టీని వీడొద్దన్న ఉద్దేశంతో చైర్మన్ గట్టు యాదవ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్‌తో ఆయన రాజీనామా చేయించిన విషయం తెలిసిందే. అయితే, శనివారం 8 మంది కౌన్సిలర్లు బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి, కాంగ్రెస్‌లో చేరుతున్నట్లు ప్రకటించారు. గత మునిసిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ తరఫున ఐదుగురు సభ్యులు గెలువగా, ఆ తర్వాత బీజేపీ నుంచి ఇద్దరు, బీఆర్ఎస్ నుంచి ఇద్దరు ఆ పార్టీలో చేరారు. టీడీపీకి ఒక కౌన్సిలర్ ఉండగా ఆమె కూడా కాంగ్రెస్‌కే మద్దతు తెలుపుతున్నారు. తాజాగా 8 మంది కౌన్సిలర్ల రాజీనామాతో కాంగ్రెస్ బలం 18కి చేరనుంది. దీంతో మొత్తం 33మంది కౌన్సిలర్లున్న వనపర్తి మునిసిపల్ పీఠాన్ని కాంగ్రెస్ చేజిక్కించుకోవడం ఖాయంగా కనిపిస్తోంది.





ప్రపంచ దేశాల చూపు మోదీ వైపు

బీజేపీ చేవేళ్ల ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

దోమ, మార్చి 30: దేశ ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వం కోసం దేశ ప్రజలతో పాటు ప్రపంచ దేశాలు ఎదురు చూస్తున్నాయని బీజేపీ చేవేళ్ల ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. మండలంలోని పాలెపల్లి, గోడుగోనిపల్లి, బాస్‌పల్లి, దోమ, ఐనాపూర్, మల్లెపల్లి తదితర గ్రామాల్లో శనివారం నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. గతంలో కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు ఓటేసిన వారు ఇప్పుడు బీజేపీకి ఓటేసేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి దిశగా దూసుకెళ్తోందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.7లక్షల కోట్లు అప్పు చేసిందని ఆరోపించారు. కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారన్నారు. ఇప్పటికైనా ఓటు బ్యాంకు రాజకీయాలను పక్కన పెట్టాలన్నారు. ప్రజలకు కనీస సౌకర్యాలు విద్య, వైద్యంపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. ఇక కాంగ్రెస్ ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు మాధవరెడ్డి, రాష్ట్ర నాయకులు కరణం ప్రహ్లాద్‌రావు, పరిగి నియోజకవర్గ ఇన్‌చార్జి మారుతి కిరణ్ బూనెటి, మండల అధ్యక్షుడు పి.అనంతయ్య, నాయకులు యాదయ్య, మల్లేశం పాల్గొన్నారు.

బీజేపీ అధికారంలోకి రావడం ఖాయం

కులకచర్ల: కేంద్రంలో మూడోసారి బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని బీజేపీ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. ముజాహిద్‌పూర్, బండవెల్కిచర్ల, సాల్విడ్, ఘనపూర్, చౌడాపూర్, కొత్తపల్లి, మరికల్ తదితర గ్రామాల్లో శనివారం ప్రజా ఆశీర్వాద యాత్ర నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి బీజేపీకి ఓటు వేయాలని ఓటర్లతో అభ్యర్థించారు. గతంలో ఉన్న ఎంపీలు గ్రామాలకు వచ్చిన దాఖలాలు లేవని, తాను ఎల్లవేళాల ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రత్నం, ప్రహ్లాద్‌రావు, మారుతికిరణ్, మాధవరెడ్డి, వెంకటయ్యగౌడ్, సౌమ్యారెడ్డి, షైపాల్, సురేశ్, అంజిలయ్య, జానకిరామ్, షైపాల్, గుడాల వెంకటయ్య, శ్రీనివాస్, హన్మంతు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బీజేపీ చేవేళ్ల ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

కార్యకర్తలతో కలిసి చెరువులో ఈత

ప్రజా ఆశీర్వాద యాత్రలో పాల్గొన్న కొండ విశ్వేశ్వర్‌రెడ్డి సరదాగా చెరువులో ఈత కొట్టారు. శుక్రవారం రాత్రి ముజాహిద్‌పూర్‌లో నిద్రించిన ఆయన శనివారం ఉదయం గ్రామ సమీపంలోని అక్కమ్మ చెరువుకు వెళ్లి కార్యకర్తలతో కలిసి స్నానం చేశారు.



విగ్రహ ప్రతిష్ఠాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే మల్లారెడ్డి

రేణుకా ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన

మేడ్చల్ టౌన్, మార్చి 30: మండలంలోని రావల్‌కోల్ గ్రామంలో శ్రీ రేణుకా ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. గ్రామంలో నిర్మించిన ఆలయంలో వేదపండితులు మంత్రోచ్ఛరణల మధ్య అమ్మ వారి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. ప్రత్యేకపూజలతో పాటు హోమం నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మల్లారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఉపాధ్యక్షుడు వెంకటేష్, స్థానిక బీఆర్ఎస్ నాయకులు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.



విగ్రహ ప్రతిష్ఠలో పాల్గొన్న జడ్పీ చైర్మన్ శరత్‌చంద్రారెడ్డి

వైభవంగా ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన

ఘట్‌కేసర్, మార్చి 30: మున్సిపాలిటీ పరిధి బొక్కోనిగూడలో శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాన్ని శనివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. మూడు రోజులుగా ప్రత్యేక పూజలు నిర్వహించి శనివారం ఉదయం మంటపపూజలు, స్థాపిత దేవాతాహవననం, గర్తన్యాసం, యంత్రప్రతిష్ఠ, మూర్తిప్రతిష్ఠ, ప్రాణప్రతిష్ఠ, బింబదర్శనం, బలిహరణ, హారతి, శాంతి కల్యాణం(సీతారాముల కల్యాణం) జరిపించారు. అనంతరం భక్తులు నూతర సీతారాములుకు ఓడిబియ్యం పోసి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం నూతన ఆలయంలో శ్రీ అభయాంజనేయ స్వామిని మేడ్చల్ జడ్పీచైర్మన్ మలిపెద్ది శరత్‌చంద్రారెడ్డి, మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్, డీసీసీ సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి, ఘట్‌కేసర్ మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్, పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్‌రెడ్డి, ఘట్‌కేసర్ వైస్‌చైర్మన్ మాధవరెడ్డి, పలువురు కౌన్సిలర్లు ఆయాపార్టీల నాయకులు స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కట్ట దేవేందర్‌రెడ్డి, బొక్క శ్రీనివాస్‌రెడ్డి, ఎంపాల సుధాకర్‌రెడ్డి, బొక్క కొండల్‌రెడ్డి, బొక్క ప్రభాకర్‌రెడ్డి, కట్ట సుధాకర్‌రెడ్డిలు భక్తులకు అన్నదానం చేశారు. పూజా కార్యక్రమాలకు హజరైన నాయకులను స్థానిక కౌన్సిలర్ బొక్క సంగీతా ప్రభాకర్‌రెడ్డి శాలువాలతో సత్కరించారు.

ఓటు హక్కును వినియోగించుకోవాలి

● ఇబ్రహీంపట్నం ఆర్డీవో అనంతరెడ్డి

ఇబ్రహీంపట్నం, మార్చి 30 : వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో ప్రతి ఒక్కరు నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకొని మంచి ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలని ఇబ్రహీంపట్నం ఆర్డీవో కె.అనంతరెడ్డి అన్నారు. ఎన్నికల కమిషన్ ఆధ్వర్యంలో శనివారం గురునానక్ విద్యా సంస్థల నుంచి ఇబ్రహీంపట్నం చౌరస్తా వరకు 5కే రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్లచే ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ ఏపీఎం బాల్‌రాజ్, తహసీల్దార్లు రవీందర్ ప్రసాద్, అయ్యప్ప, ఎంపీడీవోలు నరేందర్‌రెడ్డి, బాలశంకర్, మున్సిపల్, రెవెన్యూ, మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

గ్యాస్ ఏజెన్సీని తనిఖీ చేసిన పౌరసరఫరాల అధికారి

శంషాబాద్, మార్చి 30: శంషాబాద్‌లోని ఓ పాత ఇనుపసామానుల దుకాణంలో నిన్న అగ్ని ప్రమాదం జరిగడంతో దాని పక్కనే ఉన్న ప్రియాంక గ్యాస్ ఏజెన్సీ కార్యాలయాన్ని శనివారం పౌరసరఫరాలశాఖ అధికారి రఘునందన్ తనిఖీ చేశారు. ప్రమాదం జరిగినదుకాణంపై పోలీసులకు ఫిర్యాదు చేయాలని నిర్వాహకులకు చెప్పారు. గ్యాస్ ఏజెన్సీ రికార్డులను పరిశీలించారు. కార్యాలయంలో గ్యాస్ సిలిండర్లు నిల్వ చేయరాదని ఆదేశించారు.

ఘట్‌కేసర్ ఎంపీపీ అరెస్ట్

● రిమాండ్‌కు తరలించిన పోలీసులు

ఘట్‌కేసర్‌రూరల్, మార్చి 30(ఆంధ్రజ్యోతి) : బీజేపీ నాయకుడు, ఘట్‌కేసర్ ఎంపీపీ ఏనుగు సుదర్శన్‌రెడ్డిని మేడిపల్లి పోలీసులు శనివారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. మేడిపల్లి మండలం, చెంగిచెర్లలో హోలీ వేడుకల సందర్భంగా రెండు వర్గాల మధ్య జరిగిన గొడవలో గాయపడిన హిందువులను పరామర్శించడానికి బీజేపీ నేత బండి సంజయ్‌కుమార్‌తో కలిసి ఎంపీపీ వెళ్లాడు. అనుమతి లేకుండా చెంగిచెర్లకు వచ్చిన బండి సంజయ్‌ని ఏ1, ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి ఏ2గా పేర్కొంటూ మేడిపల్లి పోలీసులు కేసు నమోదు చేశారు. ఈమేరకు ఎంపీపీని ఘట్‌కేసర్ మండల పరిషత్ కార్యాలయం వద్ద అదుపులోకి తీసుకొని మేడిపల్లి పోలీసుస్టేషన్‌కు తరలించి సాయంత్రం రిమాండ్‌కు తరలించారు.



ఎమ్మెల్యే రంగారెడ్డికి జ్ఞాపికను అందజేస్తున్న నిర్వాహకులు

ఘనంగా వేంకటేశ్వరుడి ఉత్సవాలు

యాచారం, మార్చి 30 : యాచారం మండల కేంద్రంలోని శ్రీ తిరుమలేమని గుట్టపై శనివారం శ్రీ వేంకటేశ్వర స్వామి వారి కల్యాణోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. వివిధ గ్రామాలకు చెందిన భక్తులు తిలకిస్తుండగా వేదపండితులు స్వామి వారి కల్యాణోత్సవాన్ని నిర్వహించారు. ఉదయం స్వామివారికి అభిషేకం, ప్రత్యేక పూజలు చేశారు. స్వామి వారి కల్యాణోత్సవంలో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, యాచారం ఎంపీపీ కొప్పు సుకన్యబాషా తదితరుల హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ నిర్వాహకులు అన్నదానం చేశారు. సాయంత్రం స్వామి వారి శోభాయాత్ర నిర్వహించారు.

బంగారు రుణాలపై రూ.కోటికి పైగా లాభం

తాండూరురూరల్, మార్చి 30: రైతులకు ఇచ్చిన బంగారు రుణాలపై రూ.కోటికి పైగా ఆదాయం వచ్చిందని ఎల్మకన్నె పీఏసీఎస్ చైర్మన్ రవీందర్‌గౌడ్ అన్నారు. సొసైటీ కార్యాలయంలో శనివారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ రవీందర్‌గౌడ్ మాట్లాడుతూ ప్రస్తుతం సొసైటీకి లాభం రూపంలో వచ్చిన డబ్బును రైతులకు రుణాల రూపంలో అందజేస్తామని తెలిపారు. అదేవిధంగా 26మంది రైతుల నుంచి రూ.16లక్షల మొండి బకాయిలు రావాల్సి ఉందని అన్నారు. ఈ సమావేశంలో సొసైటీ వైస్‌చైర్మన్ ప్రశాంత్‌రెడ్డి, సీఈవో శ్రీనివాస్, చంద్రారెడ్డి, అమతయ్యగౌడ్, రాఘవేందర్, వెంకట్‌రాంరెడ్డి పాల్గొన్నారు.

ప్రభుత్వ వసతిగృహాల సందర్శన

మోమిన్‌పేట్, మార్చి 30: ప్రజా సంఘాల నాయకురాలు, పీవోడబ్ల్యూ జిల్లా కార్యదర్శి వై.గీత శనివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ వసతి గృహాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మండల కేంద్రంలోని అర్బన్ రెసిడెన్షియల్‌లో నెలకొన్న దుర్భర పరిస్థితులపై డీఈవో సమాధానం చెప్పాలన్నారు. అసౌకర్యాల నడుమ 30మంది విద్యార్థులకు 17మంది మాత్రమే హాస్టల్‌లో ఉంటున్నారని తెలిపారు. డీఈవో నిర్లక్ష్య ధోరణిని అవలంబిస్తున్నారని ఆరోపించారు. ప్రజాసంఘాల నాయకులు మాణిక్యం, శివకుమార్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

బెల్కటూర్‌లో సమస్యలు పరిష్కరించాలి

తాండూరు రూరల్, మార్చి 30: తాండూరు మండలం బెల్కటూర్ గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని గ్రామస్తులు శనివారం అసెంబ్లీ స్పీకర్, వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్‌ని కోరారు. వికారాబాద్‌లోని ఎమ్మెల్యే కార్యాలయ ప్రారంభోత్సవం సందర్భంగా ఆయనను కలిసి సన్మానించారు. స్పీకర్ స్వగ్రామం బెల్కటూర్ కావడంతో గ్రామస్తులతో ఆయన కాసేపు ముచ్చటించారు. గ్రామంలో సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గ్రామస్తులు స్పీకర్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు పల్లె నర్సింహులు, వెంకటేష్, చంద్రప్ప, జగ్గప్ప, రాములు, వెంకటప్ప, పకీరప్ప, శ్రీనివాస్, నర్సప్ప తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు

● డీపీవో సురేశ్‌మోహన్

చేవెళ్ల, మార్చి 30 : గ్రామాల్లో నీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు చేపట్టాలని డీపీవో సురేశ్ మోహన్ అధికారులకు సూచించారు. శనివారం శంకర్‌పల్లి మండల పరిషత్ కార్యాలయంలో అధికారులు, గ్రామ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో మిషన్ భగీరథ నీరు సక్రమంగా సరఫరా అవుతుందా లేదా అని ఎప్పటికప్పుడు సమీక్షించుకోవాలన్నారు. మిషన్ భగీరథ నీరు సరిపోని యెడల ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని ఆదేశించారు. సకాలంలో ఇంటి పన్నులు వసూళ్లు చేయాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకునే విధంగా కార్యదర్శులు పని చేయాలన్నారు. పారిశుధ్య నిర్వహణలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో డీఎల్‌పీవో సతీష్‌రెడ్డి, ఎంపీడీవో వెంకయ్యగౌడ్, ఎంపీవో గీత, గ్రామ కార్యదర్శులు ఉన్నారు.

ప్రశాంతంగా ముగిసిన పది పరీక్షలు

- చివరి రోజు ఉత్సాహంగా హాజరైన విద్యార్థులు
- కలిసి చదువుకున్న స్నేహితులకు వీడుకోలు
- మళ్లీ కళాశాల్లో కలుద్దామని భావోద్వేగం

ఆమనగల్లు/షాద్‌నగర్‌అర్బన్/చేవెళ్ల/షాద్‌నగర్/కందుకూరు/కేశంపేట/కొందుర్గు, మార్చి 30 : పదో తరగతి వార్షిక పరీక్షలు శనివారంతో ప్రశాంతంగా ముగిశాయి. ఆమనగల్లు, కడ్తాల, మాడ్గుల, తలకొండపల్లి మండల కేంద్రాల్లో పరీక్షలు ముగియగానే విద్యార్థులు ఉత్సాహంగా ఇళ్ల బాటపట్టారు. పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధిస్తామని పలువురు విద్యార్థులు విక్టరీ సింబల్ చూపిస్తూ ధీమా వ్యక్తం చేశారు. బేకరీలు, హోటళ్లలో పార్టీలు చేసుకున్నారు. దీంతో పట్టణంలో టీ కొట్లు, జ్యూస్ సెంటర్లు, బేకరీలవద్ద విద్యార్థుల సందడే కనిపించింది. ఏళ్లతరబడి ఒకే చోట చదువుకున్న విద్యార్థులు పదోతరగతి పూర్తి కావడంతో విడిపోతున్నామని భావోద్వేగం చెందారు. ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ కనిపించారు. ఇంటర్‌లోనూ ఒకే చోట చదువుకోవాలని పలువురు ఆశాభావం వ్యక్తం చేశారు. ఏడాది పాటు పుస్తకాలతో కుస్తీ పట్టిన విద్యార్థులు చివరిరోజు ఉత్సాహంగా కనిపించారు. ఇన్నాళ్లు కలిసి చదువుకున్న స్నేహితులతో మాట్లాడి, భవిష్యత్తులో కలుస్తామో లేదో అనట్టు ఒకరికొకరు వీడ్కోలు చెప్పుకున్నారు. పరీక్ష ముగియగానే పాఠశాలలకు చేరుకుని ఉపాధ్యాయులు, స్నేహితులను కలిశారు. ఇంటర్‌లో అడ్మిషన్ పొందే వరకు ఎంజాయ్ చేయాల్సిందేనన్నట్టుగా వెళ్లిపోయారు.


చౌదరిగూడలో బయటికొస్తూ కేరింతలు కొడుతున్న విద్యార్థులు


కేశంపేట : కొత్తపేట పాఠశాలలో విద్యార్థుల సంబురాలు


కందుకూరు: విక్టరీ సింబల్ చూపుతున్న విద్యార్థినులు


చేవెళ్ల : ఓ పాఠశాల వద్ద విద్యార్థుల ఆలింగనం


షాద్‌నగర్‌లో బయటకు వస్తున్న విద్యార్థులు


షాబాద్‌లో బయటకు వస్తున్న విద్యార్థులు

క్రైం కార్నర్

గంజాయి విక్రయిస్తున్న వ్యక్తి రిమాండ్


స్కూటీని తనిఖీ చేస్తున్న ఎస్సై

షాద్‌నగర్, మార్చి 30 : గంజాయి విక్రయిస్తున్న ఓ వ్యక్తిని అరెస్టు చేసి, అతని నుంచి 150 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించినట్లు చౌదరిగూడ ఎస్సై సక్రం తెలిపారు. శుక్రవారం పోలీసులకు అందిన ముందస్తు సమాచారం మేరకు మండల పరిధిలోని ముష్టిపల్లి గ్రామ శివారులో మహబూబ్‌నగర్ జిల్లా బాలానగర్ మండలం అమ్మపల్లి గ్రామానికి చెందిన పంకజ్‌కుమార్ అనే వ్యక్తి తన స్కూటీ డిక్కీలో 150 గ్రాముల గంజాయిని తీసుకొని వెళ్తున్నట్లు పోలీసులు గుర్తించారు. అతన్ని అదుపులోకి తీసుకొని విచారించారు. హైదరాబాద్ నుంచి గంజాయిని అక్రమంగా తీసుకెళ్లి షాద్‌నగర్ పరిసర ప్రాంతాల్లో విక్రయించేందుకు వస్తున్నట్లు పోలీసుల దర్యాప్తులో తేలిందన్నారు. రెవెన్యూ అధికారులతో పంచనామా నిర్వహించి శనివారం పంకజ్‌కుమార్‌పై కేసు నమోదు చేసి, రిమాండ్‌కు పంపినట్లు ఎస్సై తెలిపారు.

కారును ఢీకొన్న ఇసుక ట్రాక్టర్


ప్రమాదానికి గురైన కారు

మాడ్గుల, మార్చి 30 : అతివేగంగా వచ్చిన ఓ ఇసుక ట్రాక్టర్ కారును ఢీకొట్టిన సంఘటన మాడ్గుల మండలంలోని ప్రభుత్వ కళాశాల సమీపంలో జరిగింది. ఆమనగల్లు నుంచి బ్రాహ్మణపల్లి వైపు వెళుతున్న మారుతి బ్రెజా కారును బ్రాహ్మణపల్లి నుంచి మాడ్గుల వైపు వస్తున్న ఇసుక ట్రాక్టర్ అతివేగంగా వచ్చి ఢీకొట్టిందని సీఐ విష్ణువర్ధన్‌రెడ్డి తెలిపారు. ఈ ప్రమాదంలో కారు డ్యామేజ్ అయిందని చెప్పారు. కారు డ్రైవర్ మారోజ్ జగన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

షార్ట్ సర్క్యూట్‌తో గడ్డి లోడ్ ట్రాక్టర్ దగ్ధం


మంటల్లో గడ్డిలోడ్ ట్రాక్టర్

కొత్తూర్, మార్చి 30 : కొత్తూర్ మండల పరిధిలోని ఇన్ముల్‌తండా వద్ద శనివారం రాత్రి గడ్డిలోడ్‌తో వెళ్తున్న ఓ ట్రాక్టర్‌కు విద్యుత్ తీగలు తగిలి మంటలు చెలరేగి దగ్ధమైంది. తండావాసుల కథనం ప్రకారం ఇన్ముల్ నర్వ నుంచి ఆ తండా మీదుగా ముందుకు వెళ్తున్న గడ్డిలోడ్ ట్రాక్టర్‌కు పైన ఉన్న విద్యుత్ తీగలు తగిలి మంటలు చెలరేగాయి. ఇది గమనించని డ్రైవర్ ముందుకు వెళ్లడంతో ట్రాక్టర్‌కు మంటలు అంటుకుని గడ్డి కట్టలు రోడ్డుపై పడ్డాయి. రోడ్డుకు ఇరువైపులా నివాసాలు ఉన్నా ఏ ప్రమాదం జరుగలేదు. మంటలను గమనించిన తండా వాసులు వెంటనే అప్రమత్తమై మంటలను ఆర్పివేశారు. ట్రాక్టర్ డ్రైవర్ పరారిలో ఉన్నాడు.

తలకొండపల్లి : మండల పరిధిలోని చుక్కాపూర్ గ్రామంలో శనివారం మధ్యాహ్నం రెండు గడ్డి వాములు దగ్ధమయ్యాయి. గ్రామానికి చెందిన రైతులు కమ్మరి పుల్లయ్య, మైపాల్ వరిని కోసి కల్లం వద్ద గడ్డి వాములు వేశారు. గుర్తుతెలియని వ్యక్తులు మద్యం సేవించి బీడీలు తాగి అక్కడ వేయడంతో గడ్డి వాములు అంటుకున్నట్లు రైతులు ఆరోపించారు. వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

పనితీరును బట్టే ప్రజల్లో గుర్తింపు


ఎంపీడీవో సన్మానిస్తున్న కలెక్టర్

ఆమనగల్లు, మార్చి 30 : వృత్తి ధర్మాన్ని నిస్వార్థంగా నిర్వర్తించే ప్రభుత్వ ఉద్యోగులు వారి పని తీరును బట్టే పదవి విరమణ అనంతరం కూడా ప్రజల్లో గుర్తింపు పొందుతారని పలువురు అధికారులు అన్నారు. పదవి విరమణ పొందుతున్న ఆమనగల్లు ఎంపీడీఓ ఫారుక్ హుస్సేన్‌ను జిల్లా కలెక్టర్ శశాంక్, అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్, సీఈఓ కృష్ణారెడ్డి డీపీఓ సురేష్ మోహన్ అభినందించారు. ఈనెల 31న ఆదివారం పదవి విరమణ పొందుతున్న నేపథ్యంలో శనివారం కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా అధికారులతో కలిసి కలెక్టర్ శశాంక్ ఎంపీడీఓను ఘనంగా సన్మానించారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు. కాగా ఆమనగల్లులో శనివారం స్థానిక కల్యాణి గార్డెన్‌లో మండల పరిషత్ అధికారులు, సిబ్బంది, కుటుంబ సభ్యులు పదవి విరమణ వీడ్కోలు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమనగల్లు, మాడ్గుల మండలాలకు చెందిన పలువురు ఎంపీడీవోలు, ఉద్యోగులు పాల్గొని ఎంపీడీవో దంపతులను ఘనంగా సత్కరించారు. అధికారులు పాల్గొన్నారు.

నేటి నుంచి అంతర్రాష్ట్ర బండలాగుడు పోటీలు


ఆమనగల్లు, మార్చి 30 : తలకొండపల్లి మండలం దేవుని పడకల్ గ్రామంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం నుంచి అంతర్‌రాష్ట్ర బండలాగుడు పోటీలు నిర్వహించబోతున్నామని నిర్వాహకులు కాసు శ్రీనివాస్ రెడ్డి, డోకూరు ప్రభాకర్‌రెడ్డి, కాడెమోని శ్రీశైలం, శంకర్ తెలిపారు. శనివారం ఏర్పాట్లను వారు పరిశీలించారు. తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, కర్ణాటక నుంచి కాడెద్దులు పాల్గొననున్నాయని చెప్పారు. ఈ పోటీల్లో విజేతలకు మొదటి బహుమతి రూ.1,00,116, రెండవ బహుమతి రూ.80,116 మూడవ బహుమతి రూ. 70,116, నాల్గవ బహుమతి రూ.50,166లు, ఐదవ బహుమతి రూ. 30,116, ప్రోత్సాహ బహుమతులు రూ.8,116చొప్పున ఉంటాయని చెప్పారు. పోటీల ప్రారంభానికి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, తదితరులు హాజరవుతారని వారు తెలిపారు.

పూలే జీవితం అందరికీ ఆదర్శం


విరాళం అందజేస్తున్న లక్ష్మీనర్సింహారెడ్డి

కడ్తాల్ , మార్చి 30 : మహాత్మా జ్యోతిబాపూలే జీవితం, మార్గం అందరికీ అనుసరణీయమని రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం మాజీ అధ్యక్షుడు గూడూరు లక్ష్మీనర్సింహారెడ్డి అన్నారు. మహనీయుల జీవితాలను యువత ఆదర్శంగా తీసుకొని సమాజ సేవకు అంకితం కావాలని ఆయన పిలుపునిచ్చారు. కడ్తాల మండలం చరికొండ గ్రామంలో యువక్రాంతి యువజన సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసే జ్యోతిబా పూలే విగ్రహం ఏర్పాటుకు ఆయన రూ.10 వేలు ఇచ్చారు. శనివారం కమిటీ సభ్యులకు కడ్తాలలో ఆయన అందజేశారు. స్థానిక నేతలు గురిగళ్ల రామచంద్రయ్య, మూడ అశోక్, యువ క్రాంతి యువజన సంఘం అధ్యక్షుడు సాప యాదయ్య, సభ్యులు రమేశ్, కృష్ణ, మహేందర్, పాల్గొన్నారు.

బాధితుడికి ఆర్థిక సహాయం


బాదితునికి చెక్కు అందచేస్తున్న నాయకులు

మాడ్గుల, మార్చి 30 : మాడ్గుల మండలంలోని అప్పారెడ్డిపల్లి గ్రామానికి చెందిన కొమ్ము మహేందర్‌కు చెందిన పూరి గుడిసె ఇటీవల దగ్ధమయింది. కాగా విషయం తెలుసుకున్న తెలంగాణ బ్లాక్ వాయిస్ సంస్థ ఫౌండర్ ప్రెసిడెంట్ శ్రీధర్ గోవింద్ ఆధ్వర్యంలో సేకరించిన రూ.16,000ను శనివారం బాధితుడికి అందజేశారు. ఏ ఆపద వచ్చినా తెలంగాణ బ్లాక్ వాయిస్ అండగా ఉంటుందని ఆయన చెప్పారు. కార్యక్రమంలో పల్లేటి వెంకటేష్, పల్లేటి శ్రీను, పల్లేటి సంజీవ, జనార్ధన్, సుశాంత, రమేష్, శ్రీశైలం పాల్గొన్నారు.

విగ్రహ ప్రతిష్ఠాపన వేడుకలు ప్రారంభం

కడ్తాల్ , మార్చి 30 : కడ్తాల మండలం మైసిగండి గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ తుల్జాభవాని దేవాలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన వేడుకలు శనివారం వైభవంగా ప్రారంభమయ్యాయి. తొలి రోజు మహాగణపతి హోమం, నవగ్రహహోమం, వాస్తు, శాంతి హోమం, ప్రవేశబలి, పూర్ణాహుతి, విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవాచనం, అంకురార్పణ, యాగశాల మండప పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సక్రి, నిర్వాహకులు దూద్యానాయక్, రవి, దేనానాయక్, మంగ్య, సర్వంత్, సోమ్లు, శ్రీను, యాది, పాల్గొన్నారు.

తలకొండపల్లి : మండల పరిధిలోని చీపునుంతల గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ శివ సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో విగ్రహ ప్రతిష్ఠ వేడుకలు శనివారం భక్తి శ్రద్ధలతో వైభవంగా ప్రారంభమయ్యాయి. అర్చకులు శ్రీనివాసశర్మ, నరసింహశర్మ, రాజుశర్మ ఆధ్వర్యంలో తొలి రోజు హోమం, ప్రత్యేక పూజాకార్యక్రమాలు గీతా పారాయణం నిర్వహించారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.


తలకొండపల్లి : హోమంలో భక్తులు


పూజల్లో జడ్పీటీసీ విశాలశ్రవణ్‌రెడ్డి

ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరు పాలు పంచుకోవాలని టీపీసీసీ సభ్యుడు ఆయిళ్ల శ్రీనివాస్‌గౌడ్, ఆమనగల్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహ, డీసీసీ ప్రధాన కార్యదర్శి బీక్యనాయక్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బీచ్యానాయక్ అన్నారు. తలకొండపల్లి మండలం దేవుని పడకల్ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని శనివారం కాంగ్రెస్ నాయకులతో కలిసి వారు సందర్శించారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారితో చేగూరి వెంకటేశ్, హీరాసింగ్, తులసీరామ్ నాయక్, జవహర్‌లాల్ నాయక్, మాజీ సర్పంచ్ శ్రీశైలం, పాల్గొన్నారు.

కేశంపేట : సమాజంలో ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనతో మెలగాలని టీయూడబ్ల్యూజే(ఐజేయూ) రాష్ట్ర కార్యదర్శి గుడుపల్లి శ్రీనివాస్, కేశంపేట జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రవణ్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని పుట్టోనిగూడ గ్రామంలో ఆంజనేయస్వామి విగ్రహ పునఃప్రతిష్ఠాపనలో భాగంగా శనివారం నిర్వహించిన పూజా కార్యక్రమాలకు వారు ముఖ్య అతిథులుగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. జగన్‌నాయక్, రాజునాయక్, రాఘవేందర్‌యాదవ్, రమేష్, శివకుమార్, పాల్గొన్నారు.

దళితుల భూమి కబ్జాకు యత్నం

- అడ్డుకున్న దళిత బాదితులు


ఇరువర్గాలతో మాట్లాడుతున్న పోలీసులు

చేవెళ్ల, మార్చి 30 : మండల పరిధిలోని అజీజ్‌నగర్ గ్రామంలో దళితులు సాగు చేసుకునేందుకు 1954లో నాటి ప్రభుత్వం ఇచ్చిన సర్వే నెంబర్ 177/17/ఇ లోని అంతంగారి నర్సింగ్‌రావుకు చెందిన అసైన్డ్ భూమిని కొందరు బడాబాబులు కబ్జా చేసేందుకు ప్రయత్నించగా శనివారం ఆయన, కుటుంబ సభ్యులు అడ్డుకున్నారు. తాము సాగు చేసుకుంటుంన్న భూమిలోకి అక్రమంగా ప్రవేశించి ప్రహరీని నిర్మించడంపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ భూమికి సంబంధించిన పాత పాసు పుస్తకాలు, పూర్తి పత్రాలు తమ వద్ద ఉన్నాయని చెప్పారు. తాము సాగు చేసుకుంటున్న భూమిని కబ్జాదారుల నుంచి కాపాడాలని నర్సింగ్‌రావు విజ్ఞప్తి చేశారు. సర్వే నెంబర్ 177/17/ఇ.లో తన తాత అంతంగారి పెద్ద జంగయ్యకు 1954లో ప్రభుత్వం 2 ఎకరాల 6 గుంటల అసైన్డ్ భూమిని సాగు చేసుకునేందుకు ఇచ్చిందని నర్సింగ్ చెప్పారు. నాటి నుంచి తాము ఆ భూమిలో వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. కాగా తమ భూమి పక్కనే ఉన్న సర్వే నెంబర్ 177/14లో 3 ఎకరాల 11 గుంటల అసైన్ భూమి కోర్టు వివాదంలో ఉందని, దాన్ని నగరానికి చెందిన ఓ బడా వ్యక్తి దాన్ని కొనుగోలు చేశాడని చెప్పారు. ఆ వ్యక్తి కన్ను సర్వే నెంబర్ 177/17.ఇ లోని తమ భూమిపై పడిందని ఆరోపించారు. వారి నుంచి తమకు తనకు, తన కుటుంబ సభ్యులకు ప్రాణహాని ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఆందోళనలో అంతంగారి మల్లేష్, యాదయ్య, భారతమ్మ, లక్ష్మమ్మ, సుమతమ్మ, భిక్షపతి ఉన్నారు. ఇదే విషయంపై మొయినాబాద్ తహసీల్దార్ గౌతమ్‌కుమార్‌ను వివరణకోరగా సర్వే నెంబర్ 177/14లోని 3 ఎకరాల 11 గుంటల అసైన్డ్ భూమి విక్రయం జరిగినట్లు తమ దృష్టికి రాలేదని చెప్పారు. అలా జరిగితే సదరు వ్యక్తులపై చర్యలు తీసుకొని, ఆ భూమిని స్వాధీనం చేసుకోవడం జరుగుతుందని చెప్పారు. కాగా మొయినాబాద్ సీఐ పవన్ కుమార్‌రెడ్డి అక్కడికి చేరుకుని ఇరువర్గాలతో మాట్లాడి వివాదాన్ని కోర్టులో తేల్చుకోవాలని సూచించారు.

ఆలయ నిర్మాణానికి విరాళం


బాల్‌రాజ్‌ను సన్మానిస్తున్న నాయకులు

చేవెళ్ల, మార్చి 30 : చేవెళ్ల పట్టణ కేంద్రంలో నిర్మిస్తున్న మల్లన్న దేవాలయానికి కావలసిన స్టీల్‌ను పూర్తిగా తానే ఇప్పిస్తానని చేవెళ్ల మాజీ ఎంపీపీ. బాల్‌రాజ్ హామీ ఇచ్చారు. శనివారం చేవెళ్ల మండల కేంద్రంలోని కురుమ సంఘం నాయకులు మాజీ ఆయనన సన్మానించారు. మల్లన్న దేవాలయం నిర్మాణంలో విరాళాలు ఇచ్చేందుకు దాతలు మరింత మంది ఆర్థికంగా సహాయం అందించాలని కురుమ సంఘం నాయకులు కోరారు. కార్యక్రమంలో సంఘం నాయకులు గుత్తి మల్లేశ్, శ్రీనివాస్, బాలయ్య, మహేందర్, రాములు, ఉన్నారు.

ఈస్టర్ వేడుకలు

చేవెళ్ల, మార్చి 30 : ఈస్టర్ వేడుకల్లో భాగంగా శనివారం చేవెళ్ల మండల పరిధిలోని ఆలూర్ గ్రామంలో క్రైస్తవులు ర్యాలీ నిర్వహించారు. ప్రతి ఒక్కరూ యేసు చూపిన మార్గంలో నడుచుకోవాలని సూచించారు. చర్చిలో ప్రత్యేక వారు ప్రార్థనలు చేశారు.

సీఎం సోదరుడిని కలిసిన ఎంపీటీసీ


తిరుపతి రెడ్డితో ఎంపీటీసీ కిషన్‌రెడ్డి

ఆమనగల్లు/మాడ్గుల, మార్చి 30 : సీఎం రేవంత్‌రెడ్డి సోదరుడు, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు తిరుపతిరెడ్డిని శనివారం మాడ్గుల మండలం కొల్కులపల్లి గ్రామ ఎంపీటీసీ, ఆమనగల్లు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. కల్వకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని తిరుపతిరెడ్డిని కోరినట్లు కిషన్‌రెడ్డి చెప్పారు.

న్యాయవాదులకు అండగా ఉంటా


రాజేష్‌కుమార్‌ను అభినందిస్తున్న సతీష్‌రెడ్డి

షాబాద్, మార్చి 30 : న్యాయవాదులకు అండగా ఉంటానని సిటీ సివిల్ కోర్టు బార్ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ బర్క రాజేష్‌కుమార్ అన్నారు. షాబాద్ మండల పరిధిలోని బోడంపహాడ్ గ్రామానికి చెందిన రాజేష్‌కుమార్ శనివారం హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టులో జరిగిన బార్ అసోసియేషన్ ఎన్నికల్లో జాయింట్ సెక్రెటరీగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సిటీ కోర్టులో ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి అవకాశాన్ని ఇచ్చిన న్యాయవాదులకు ధన్యవాదాలు తెలిపారు. ప్రజలందరికీ ఉచిత న్యాయ సలహాలు అందించడానికి తన వంతు కృషి చేస్తానన్నారు. బీఆర్ఎస్ లీగల్ సెల్ రాష్ట్ర నాయకుడు పీసరి సతీష్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

ఆలయానికి ట్రాన్స్‌ఫార్మర్ సౌకర్యం


ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభిస్తున్న గ్రామస్థులు

కొందుర్గు, మార్చి, 30 : మండల కేంద్రం శివారులో పెండ్యాల గుట్ట మీద ఉన్న శ్రీ లక్ష్మీనృసింహస్వామి పాత దేవాలయానికి విద్యుత్ సౌకర్యం అందుబాటులోకి వచ్చింది. శనివారం విద్యుత్ సౌకర్యం నిమిత్తం ఏర్పాటు చేసిన 15కేవి ట్రాన్స్‌ఫార్మర్‌ను గ్రామస్థులు ప్రారంభించారు. ఉగాదికి స్వామి వారి బ్రహోత్సవాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని, విద్యుత్ సౌకర్యం కల్పించాలని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను కోరగా, ట్రాన్స్‌ఫర్ ఏర్పాటు చేయించారని గ్రామస్థులు చెప్పారు. ఎమ్మెల్యే, విద్యుత్ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో చేవెళ్ల కృష్ణయ్య, కె రాములు గౌడ్, బోయ శ్రీశైలం, నర్సింలు, మల్లేష్, జె బాల్‌రాజ్, భరత్, నరేందర్‌గౌడ్, వేణుగోపాల్, అంజయ్య, పాల్గొన్నారు.

'మచ్చలేని నాయకుడు విశ్వేశ్వర్‌రెడ్డి'


అనంత్‌రెడ్డి

చేవెళ్ల, మార్చి 30 : మచ్చలేని నాయకుడు కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అని లోక్‌సభ ఎన్నికల్లో చేవెళ్ల గడ్డపై కాషాయం జెండా ఎగరడం ఖాయమని బీజేపీ చేవెళ్ల మండల ప్రధాన కార్యదర్శి అత్తెల్లి అనంత్‌రెడ్డి అన్నారు. శనివారం ఆయన చేవెళ్లలో విలేకరులతో మాట్లాడుతూ మోదీ మళ్లీ ప్రధాని అవుతారని చెప్పారు. పార్టీలు మారే నేతలను ప్రజలు నమ్మరని ఎద్దేవా చేశారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్‌కు ప్రజలు సరైన బుద్ధిచెపుతారని తెలిపారు. బీజేపీని భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు.

ప్రవీణ్‌కుమార్‌ను గెలిపించాలి

మాడ్గుల, మార్చి30 : పార్టీలకు అతీతంగా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌ను నాగర్‌కర్నూల్ ఎంపీగా గెలిపించాలని, అభివృద్ధి చేయగల సత్తా ఆయనకే ఉందని ఆర్ఎస్పీ సపోర్టర్స్ ఆర్గనైజర్ శ్రీధర్ గోవింద్ అన్నారు. మాడ్గుల మండలంలోని నాగిళ్ల గ్రామంలో పార్టీలకు అతీతంగా ఆర్ఎస్పీ సపోర్టర్ మీట్‌ను శనివారం ప్రాంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థులుగా మూడు ప్రధాన పార్టీల వారు ఉన్నారని, చెప్పారు. వారిలో అనగారిన వర్గాల బిడ్డ అయిన ప్రవీణ్ కుమార్‌ను ఆదరించి ఎంపీగా గెలించాలని ఆయన కోరారు. వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

ఆమనగల్లు ఇన్‌చార్జి ఎంపీడీవోగా శ్రీకాంత్


ఎంపీడీవోను సన్మానిస్తున్న సిబ్బంది

ఆమనగల్లు, మార్చి 30 : ఆమనగల్ ఇన్‌చార్జి ఎంపీడీవోగా శ్రీకాంత్ నియామకమయ్యారు. ఇక్కడ ఎంపీడీవోగా పనిచేస్తున్న ఫారుక్‌హుస్సేన్ ఆదివారం పదవి విరమణ పొందుతున్నారు. ఆయన స్థానంలో తలకొండపల్లి ఎంపీడీవో శ్రీకాంత్‌కు ఆమనగల్లు ఎంపీడీవోగా అధనపు బాధ్యతలు అప్పగిస్తూ శనివారం జడ్పీ సీఈవో నుంచి ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ సందర్భంగా ఆయనను మండల పరిషత్ అధికారనులు సన్మానించారు.

కష్టపడి చదివితే ఉజ్వల భవిష్యత్తు



వార్షికోత్సవంలో నృత్యాలు చేస్తున్న విద్యార్థులు

షాబాద్, మార్చి 30 : కష్టపడి చదవితేనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని మండల విద్యాధికారి శంకర్ రాథోడ్ అన్నారు. శనివారం మండల పరిధిలోని నాగర్‌గూడ అక్షర టాలెంట్ స్కూల్ మొదటి వార్షికోత్సవానికి సంకల్ప్ విద్యాసంస్థల ఛైర్మన్ మధుకర్‌రెడ్డితో కలిసి ముఖ్యఅతిథిగా విచ్చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. చిన్నారుల నృత్యం, కళాప్రదర్శనలు చూపరులను కట్టిపడేశాయి. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు దోహదం చేస్తాయన్నారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రాజుగౌడ్, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వేసవి తాపాన్ని తీరుస్తున్న మట్టి కుండలు


కుండలను విక్రయిస్తున్న మహిళలు

ఆమనగల్లు, మార్చి 30 : మండుతున్న ఎండల నేపథ్యంలో వేసవి తాపాన్ని తీర్చే మట్టి కుండల విక్రయాలు జోరందుకున్నాయి. వేసవి ప్రారంభంలోనే పగటి ఉష్ణోగ్రతలు పెరుగడంతో ప్రజలు చల్లని నీటి కోసం మట్టి కుండల కొనుగోలుకు ప్రజలు ఆసక్తి చూపుతున్నారు. గ్రామాల నుంచి మట్టికుండలు, పట్టణాల నుంచి కూజాలు తీసుకువచ్చి ఆమనగల్లు పట్టణంలో ప్రధాన రహదారి పక్కన విక్రయాలుచేపడుతున్నారు. ఆర్థిక స్థోమత కలిగిన కుటుంబాలు ఫ్రిజ్‌లను కొనుగోలు చేస్తుండగా పేదలు మట్టికుండలను కొనుగోలు చేసి తీసుకెళుతున్నారు. వారం రోజులుగా మట్టి కుండల విక్రయాలు క్రమంగా పెరుగుతున్నాయి. ఎండల నేపథ్యంలో కుమ్మరులు కుండల విక్రయాలతో ఉపాధి పొందుతున్నారు. కుండ సైజును బట్టి రూ.100 నుంచి 250 వరకు విక్రయిస్తున్నారు.